

## ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం.. ఇచ్చిన ప్రతి హామీ అమలు పరుస్తా..

### - పశ్చిమ ఎమ్మెల్యే నాయిని ..

నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తాను శాయసక్తుల కృషి చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పశ్చిమ నియోజక వర్గం ఐదవ డివిజన్ లోని దాసరి వాడలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా మాటలు చెప్పడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నదన్నారు. నియోజకవర్గ సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 01 ప్రజాకలం ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. అనంతరం జహీరాబాద్





పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఇందులో ఎంపీ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం గురించి చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్, నారాయణ్ ఖడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, బాన్స్వాడ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చంద్ర శేఖర్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వారాంతపు సంతలో కూరగాయల బాటుతో వ్యక్తిపై దాడి చేసిన గిరిజన యువతి

ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట) ఏప్రిల్ 01 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం జరిగిన వారంతపు సంతలో ఓ గిరిజన యువతి మరో గిరిజన యువకుడు పై బరువు కొలిచే కిలో బరువు ఉన్న బాటుతో దాడి చేసింది. ఈ సంఘటనకు సంబంధించి బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మెల్ల కుంట తండాకు చెందిన దేవసోత్ సురేష్ కూరగాయల కోసం నాగిరెడ్డిపేట పట్టణంలో జరిగే వారంతపు సంతకు వచ్చాడు. అనంతరం



మార్కెట్లో కూరగాయలు కొంటుండగా లింగంపేట మండలం ఎక్కపల్లి తండాకు చెందిన సభావత్ నాన్కు అనే గిరిజన యువతి కిలోబాటుతో అతని తలపై దాడి చేసింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సురేష్ ను కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి సదరు యువతీ పై ఫిర్యాదు చేయించేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసుల సూచనల మేరకు అత్యవసర చికిత్స నిమిత్తం సురేష్ ను ఎల్లారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సురేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సదరు యువతి తమ కుమారుడిని చంపాలనే దురుద్దేశంతోనే దాడి చేసిందని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్

### - బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిన గాంధారి మండల నాయకులు





ఎల్లారెడ్డి ఏప్రిల్ 01 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నేత మత్తమాల ప్రశాంత్ గౌడ్ తన అనుచరులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే మదన్మోహన్రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర రాజధానిలోని ఎమ్మెల్యే నివాసంలో సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సాయిరాం గౌడ్, సాయిబాబా, అనిల్ నాయక్, తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే మదన్మోహన్రావు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారీ మండల గండివేట్ గ్రామ ఎంపీటీసీ సారిక శ్రీనివాస్, మాజి బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్, పద్మ శంకర్, షదుల్, గంగారాం, వెంకన్న, గోపాల్, యుసుబ్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా కండువాలు కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.



## రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి.-ఎడెల్లి గణపతి.

### -రాజ్యాంగాన్ని మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండబెడదాం.

### -దళితుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01

న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం మూల స్తంభాలుగా మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందిస్తే నేడు అధికారంలో ఉన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించడం హేయమైన చర్య అని వెంటనే తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని జాతీయ మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గణపతి, రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్ర నేటి నుంచి ఏప్రిల్ 8 వరకు జరగబోవు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారుల్లోకి వస్తే రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతాయని అందుకోసమే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్రవ్యాప్తం పర్యటనలో భాగంగా ఈ నెల 4 న జిల్లా కేంద్రం కొత్తగూడెం చేరుకుంటుందని అట్టి యాత్రలో వేలాదిమంది బాల సోదరులు పాల్గొనాలని తిరిగి రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపు సభ ఈనెల 8న తారీఖున హైదరాబాదులో ఉంటుందని వేలాదిగా మాల సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు, మండల అధ్యక్షుడు రంజా రాజా కారంపూడి సాల్మన్ రాజు, తోట మల్ల వరప్రసాద్, కొంగూరి సత్యనారాయణ, తోట మల్ల కృష్ణారావు, ఇప్పా ప్రభుదాసు, తోటమల్ల విజయ రావు, నిట్ట ఆబ్బులు, రుంజా సుమన్,కర్రి సంతోష్, ఏనుటి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సమన్వయం తో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేద్దాం

### -గంజాయి, ఆత్యాచారం కు సంబంధించిన కేసుల్లో నాన్ బెయిల్‌బుల్ వారెంట్లు ...

### -రాత్రి 10గంటల కల్లా మద్యం దుకాణాలు మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలి ...

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




హనుమకొండ

ఏప్రిల్ 1 ప్రజా కలం ప్రతినిధి

పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి రానున్న పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. కమిషనరేట్ పరిధిలోని అధికారుల పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం నెలవారి నేర సమీక్షాతో పాటు,ఎన్నిక నిర్వహణపై పోలీస్ కమిషనర్ సెంట్రల్ ఈస్ట్‌జోన్‌కు చెందిన పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ వారిగా కేసుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు పెండిరగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలని అలాగే పెండిరగ్ కేసుల్లో నిందితులను పట్టుకొనేందుకుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా నేరానికి పాల్పడిన నేరస్తుడి శిక్షపడే విధంగా న్కెపుణ్యంతో కూడి దర్యాప్తు చేయాలని గంజాయి, ఆత్యాచారం కు సంబంధించిన కేసుల్లో నాన్ బెయిల్‌బుల్ వారెంట్లు, పెండిరగ్‌లోని నిందితులను అరెస్టు కొర్టులో హజర్‌పర్చాలని, ప్రధానం శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాత్రి పదిగంటల కల్లా మద్యం దుకాణాలు మూసివేసే విధంగా స్థానిక స్టేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే మద్యం దుకాణాలు గడువులోపు మూసివేసి వున్నాయ లేదా అన్నదానిపై డిసిపి, ఏసిపి స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాల్సి వుంటుందని ఎన్నికల విధుల్లో భాగంగా అధికారులు తమ స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్ వర్క్ ఎక్కవ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు తమ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తప్పక సందర్శించాలని, అలాగే తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌళిక వసతుల ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, మరిన్ని ఏర్పాట్లకై సంబంధిత అధికారుల సమాచారం అందజేయాలని ముఖ్యంగా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు రవీందర్, అబ్దుల్ బారి, ట్రైనీ ఐపిఎస్ అధికారులు అంకిత్, శుభంనాగ్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.




## జయహెూ బి. సి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక: ఏప్రిల్ 1 : తెలుగు దేశం పార్టీ తలపెట్టిన జయహెూ బి. సి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం నెల్లి పాక గ్రామంలో టీడీపీ అధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం గురించి ఆ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు చర్చించడం జరిగింది. మండల పరిధిలోని గుండాల కాలనీ లో ఐదవ తేదీన జరగబోయే జయహెూ బి సి కార్యక్రమానికి మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామ పంచాయతీల నుంచి బిసి లు అందరు అధిక సంఖ్య లో పాల్గొని ఈ ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపిచ్చారు. అలాగే ఈ ఒక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి హాజరు అవుతారు అని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ...ప్రతి కార్యకర్త నాయకులు ప్రతి గ్రామం నుంచి బీసీ లను అధిక సంఖ్య లో తరలించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దోంతు మంగేశ్వర రావు, మాజీ వైస్ యం పిపి రావి మాధవరావు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరి వెంకన్న జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకన్న, పాటి చలపతి రావు,, మాచినేని రాజేష్, దండ మూడి రాంబాబు, బోళ్ళ పుల్లయ్య,చలకోటి రంజిత్,,నలజల శ్రీకాంత్ గుత్తా వెంకన్న ,రెడ్డి రామకృష్ణ,పడల గోపి, కొత్త పల్లి రమేష్,పెనుబల్లి వెంకన్న బాబు,గుండెల నరేష్ గుప్త మల్లాడి రామ్,మద్దాజ్ శ్రీధర్,గుంటుపల్లి రామ కృష్ణ బానోత్ శక్రు అశోక్, బండరుపల్లి హరినాథ్ మాజీ ఎంపీటీసీ సరిహద్దు వెంకన్న సత్యనారాయణ,రామ్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వదువుకు పుస్తే మెట్టెలు అందజేత

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 01.

ఇంటి పెద్దదిక్కులేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసి పెళ్లికి తమ వంతు సహకరం అందించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు.



సోమవారం దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామంలో నిరుపేద వధువు బైండ్ల అంజలి వివాహానికి పుస్తే మెట్టెలు, పెళ్లి చీర అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామానికి చెందిన బైండ్ల కవిత-యాదగిరి దంపతుల కూతురు అంజలి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందన్నారు. ఈ దంపతులకు కూతూరు, ఒక కుమారుడు ఉన్నారు. అంజలి తండ్రి యాదగిరి 10 సంత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించాడంతో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయారు. అస్సలే నిరుపేద కుటుంబం ఆడబిడ్డ పెళ్ళి చేయాలంటే తలకు మించిన భారంగా ఉంటుంది. అంజలి వివాహానికి ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున పుస్తె మెట్టేలు అందజేయడం జరిగింది. ఇంకా మానవతావాదులు ఎవరైనా ఉంటే నిరుపేద వివాహానికి సహాయం చేయగలరని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, అయేషా పర్వీన్, గ్రామస్తులు బైండ్ల నరేష్, సుధాకర్, బాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు


### - ఏడిఏ బాబు నాయక్

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 01.

ఏడిఏ బాబు నాయక్ రాయపోల్ మండల కేంద్రంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏడిఏ బాబు నాయక్, ఎపిఎం దుర్గ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు



ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి A గ్రేడ్ మద్దతు ధర 2203/- రూపాయలు, B గ్రేడ్ 2183/- రూపాయలు ప్రకటించిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు తేమశాతం 17 మించకుండా ఉండేలా చూడాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల వ్యాప్తంగా 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులందరు ముందుగా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను ధాన్యం కేంద్రాల వద్ద ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భానుప్రకాష్, సిసిలు కిష్టయ్య, ప్రవీణ్, విఓఏ నర్సింలు, వివో లీడర్ లలిత, లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# లోక్ సభ  ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ కలెక్టరేట్ లో డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు

## - జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్




హనుమకొండ ఏప్రిల్ 1 ప్రజా కలం ప్రతినిధి

కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయలలోగా నగదుకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. కావున ప్రజలు 50 వేల రూపాయలకు మించి నగదును తీసుకెళ్తూ ఎన్నికల అధికారులకు పట్టుబడితే వాటిని అధికారుల బృందం సీజ్ చేస్తారని అన్నారు.సీజ్ చేయబడిన నగదు ఆభరణాలను తనిఖీ అధికారుల బృందం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి అందజేస్తారని పేర్కొన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సిఫారసుతో పట్టుబడిన నగదు, ఆభరణాలను ట్రెజరీలో భద్రపరుస్తారని తెలిపారు. పట్టుబడిన నగదు, ఆభరణాల సమాచారాన్ని డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీకి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తెలియజేస్తారన్నారు. పట్టుబడిన నగదు, ఆభరణాలకు సంబంధించిన అన్ని ఆధారాలను సంబంధిత వ్యక్తులు సమర్పించినట్టయితే వాటన్నింటినీ డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందన్నారు. పట్టుబడిన నగదు ఆభరణాలకు సంబంధించిన వ్యక్తులు డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీకి సమర్పించిన అన్ని ఆధారాలు సరైన వని భావిస్తే వాటి విడుదలకు అనుమతినిస్తారని పేర్కొన్నారు. 50 వేల రూపాయలకు మించి 10 లక్షల లోపు నగదు ఆభరణాలు సీజ్ అయిన బాధితులు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని రెండో ఫ్లోర్ ఎస్-10 లో సంప్రదించవచ్చునని తెలిపారు. డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీలో డిఆర్డిఓ కన్వీనర్ గా, డిస్ట్రిక్ట్ ట్రెజరీ అధికారి, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. సంబంధించిన సమాచారం కొరకు

డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ ఫోన్ నెంబరు 9281494888,డి టి ఓ ఫోన్ నెంబరు 7799934090, డిసిఒ ఫోన్ నెంబర్ 9951450116 లను సంప్రదించవచ్చునని తెలిపారు.

# వరంగల్ ఎంపీగా అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించాలి

## - ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి , ప్రముఖ సినీ నటుడు బాబు మోహన్



హనుమకొండ ఏప్రిల్ 1 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ ఎంపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి, సినీ నటుడు బాబు మోహన్ అన్నారు. హన్మకొండ జిల్లా ములుగు క్రాస్ రోడ్డులోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాబు మోహన్ మాట్లాడారు. తాను పుట్టింది పెరిగింది నా బాల్యం అంతా వరంగల్ జిల్లాలోనే గడిచిందని తెలిపారు.

తాను వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రజా శాంతి పార్టీ నుంచే పోటీ చేస్తున్నా అని అన్నారు. తాను వేరే ఏ పార్టీ నుండి పోటీ చేయనని క్లారిటీ ఇచ్చారు. పార్టీ మారుతున్నట్లు లీకులు ఇస్తూ చీప్ రాజకీయాలు చేయకండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పుట్టిన వరంగల్ లో శెభాష్ అనిపించు కునేలాగా ప్రజలకు సేవా చెస్తా అన్నారు. వరంగల్ ప్రజలు తనను గెలిపించాలని, మంచి చేయాలనీ ఉద్దేశంతో పోటీ చేస్తున్న అన్నారు. కేసీఆర్ లాగా కే.ఎల్. పాల్ అబద్ధాలు చెప్పరని అన్నారు. ఉచిత విద్యా, ఉచిత వైద్యం తాను గెలిచాక ఇప్పిస్తా అన్నారు.

పేద వారికి అందరికీ ఉచిత పింఛన్లు అందిస్తానన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాధించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేను పార్టీలో చేరిన రోజే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ నన్ను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేశారని చెప్పారు.పార్టీ మారుతున్నాను అలాంటి వదంతులు పుట్టించకండి చీప్ పాలిటిక్స్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. వరంగల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తున్నానని ప్రేమతో ఆశీర్వదించి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. 25 సంవత్సరాలుగా పాలిటిక్స్ లో ఉన్నాను ఎక్కడ అబద్ధం ఆడలేదని అన్నారు. బిజెపికి వెట్టి చాకిరి చేశాను ఆవేదన వ్యక్తంచేశారు. ఫేర్ బాబు మోహన్ అనే పేరు ఉందని స్పష్టం చేశారు.పేద విద్యార్థులకు కేఏ పాల్ ఉచిత హాస్టళ్లు, విద్యా అందిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజా శాంతి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ లు, నాయకులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేఖరికి పరామర్శ

**హనుమకొండ ఏప్రిల్ 1 ప్రజా కలం ప్రతినిధి**

హనుమకొండ మాక్స్ కేర్ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గత పది రోజులుగా చికిత్స పొందుతున్న ప్రజాపక్షం విలేఖరికి ఎ. శ్రీనివాస్ ను పలువురు జర్నలిస్టు యూనియన్, ప్రెస్ క్లబ్ బాధ్యులు సోమవారం పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ కు మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ కు తరలించేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులతో మాట్లాడారు. పరామర్శించిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, జిల్లా



అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర నాయకులు కంకనాల సంతోష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సీనియర్ జర్నలిస్టులు సిరిపురం తిరుపతి రెడ్డి, ఎండి ఉస్మాన్ పాషా తదితరులు ఉన్నారు.

# వరంగల్ కాంగ్రెస్ ఎంపీ స్థానాన్ని దళిత క్రైస్తవులకు ఇవ్వాలి

## ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాస్టర్స్ డిమాండ్..

## బొడ్డు సునీత-అనంద్ కుమార్ లకి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



హనుమకొండ ఏప్రిల్ 1 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని తమకే కేటాయించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాస్టర్స్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున హనుమకొండ కేంద్రంలో కంచరకుంట పరిధిలో ఉన్న సెయింట్ పాల్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్స్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ స్థానాన్ని క్రైస్తవులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో క్రైస్తవులు ఒక వంతు భాగంగా అధికంగా ఉన్నారని అన్నారు. ఇతర పార్టీ నుంచి కొత్తగా పారాషూట్ వేసుకొని వచ్చేవారికి టికెట్ ఇవ్వకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి మాత్రమే ఇవ్వాలని అది కూడా మహిళ దళిత క్రైస్తవరాలు గత కొన్ని సంవత్సరాల నుంచి క్రైస్తవులకు అన్ని విధాలుగా అండదండగా ఉంటూ మా సామాజికానికి కృషి చేస్తున్న బొడ్డు సునీత-అనంద్ కుమార్ కి టికెట్ ఇవ్వాలని వారు కోరారు.రాహుల్ గాంధీ తెలిపిన దాని ప్రకారం కొత్తగా పార్టీలో వచ్చిన వారికి టికెట్ ఇవ్వబోమని మాట ఇచ్చారని ఇదే మాటపై కాంగ్రెస్ పార్టీ ఉండాలని కోరారు.ఎఐసిసి ఇంచార్జ్ మల్లికార్జున్ కార్గే,రాహుల్ గాంధీ,సోనియా గాంధీ,ప్రియాంక గాంధీ, రోహిత్ చౌదరి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపా దాస్ మున్షి, వేం నరేందర్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యే లు మరోసారి పునర్ ఆలోచించి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ మహిళా దళిత క్రైస్తవరాలు బొడ్డు సునీత-అనంద్ కుమార్ లకి మాత్రమే కేటాయించాలని వారు కోరారు. బొడ్డు సునీత కి వరంగల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ కేటాయిస్తే అందరిని ఏకధాటిపైకి తీసుకొచ్చి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం బొడ్డు సునీత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి మాత్రమే ప్రాముఖ్యత ఇవ్వాలని అది కూడా మహిళలకు మాత్రమే కేటాయించాలని కోరారు.వరంగల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తున్నామని తెలిపారు.వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ సీట్ మహిళలకు ఇవ్వక 30సంవత్సరాలు అవుతుందని ఇప్పటికైనా అధిష్టానం నా అభ్యర్థింపై ఆలోచించాలని కోరారు.వరంగల్ పార్లమెంట్ నియోజక ప్రజలకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన, మహిళల హక్కుల ను కాపాడుకుందేకు పార్లమెంట్లో గొంతు విప్పి మీ సమస్యల పరిష్కారం మార్గం చూపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రై సిటీస్ క్రిస్టియన్ లీడర్ పోలేపక ఇమ్మానియాల్, దైవ జనులు మోజెస్ నతనియల్,స్టాలిన్, కుమార్,రత్నం,థామస్, పాల్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున దైవజనులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ శంకర దేవాలయ ప్రతిష్టాపన మూడవరోజు ప్రత్యేక పూజలు

హనుమకొండ ఏప్రిల్ 1 ప్రజా కలం ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ భీమారం సాయి నగర్ కాలనీ జెండా శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గౌరీ శంకర్ దేవాలయ ప్రతిష్టాపనలో మూడో రోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ కమిటీ నిర్వాహకులు ఆటికం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల మార్చి 30 నుండి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు శని, ఆది, సోమవారాలలో సాయి నగర్ కాలనీ జెండా భీమారం గ్రామంలో శ్రీ గౌరీ శంకర,దుర్గ,గణేశ, సాయిబాబా పరిహార దేవత విగ్రహ ప్రతిష్టాపనలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే జరుపుటకు నిర్ణయించామని తెలిపారు. భగవత్ బంధువులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పార్వతి పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు అటికం శంకర్ గౌడ్, చింతల లక్ష్మణ్ యాదవ్, శివ, సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా

# ప్రజలను మభ్యపెడుతున్న కెసిఆర్

## - అధికారంలో ఉన్నప్పుడు రైతు ప్రయోజనాలు గుర్తుకు రాలేదు

## - రాష్ట్రంలో కరువుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

## -వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజ్



హనుమకొండ ఏప్రిల్ 1 ప్రజా కలం ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని ప్రజలను కేసీఆర్ మభ్యపెడుతు రైతులపై ఎంతో ప్రేమ ఉన్నట్లు ముసలి కన్నీరు కారుస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు మాట్లాడుతూ కేసీఆర్ కుంభకర్ణ నిద్ర లేని ప్రజలను మోసం చేయడానికే దేవరుప్పులకు వచ్చాడు అని అన్నారు.రైతుబంధు పేరుతో కోట్ల రూపాయల స్కామ్ చేసిన కేసీఆర్ కుటుంబం రైతులపై కపట ప్రేమ చూపిస్తు ముసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషించకుండా అసెంబ్లీకి రాకుండా గత ఆరు నెలలుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజల్లోకి వచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రైతుల పంటలు ఎండిపోవడానికి గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపమే కారణమని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం పై ఏమాత్రం అవగాహన లేకుండా అవినీతికి పాల్పడుతూ తమకు ఇష్టం వచ్చినట్లు నిర్మించడం వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టు పొంగిపోయిందని అన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజైనా రైతుల గురించి పట్టించుకున్నారా రైతులను కలిసారా అని ప్రశ్నించారు. కెసిఆర్ నియంత్రణ పోకడలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో తీర్పు ఇవ్వగా దాన్ని గౌరవించకుండా ప్రభుత్వాన్ని బజారుకీరుస్తా అంటూ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గ్రౌండ్ లెవెల్ వాటర్ ద్వారా 78 శాతం పంటలు, 22 శాతం మాత్రమే కాల్వ, ప్రాజెక్టుల ద్వారా పంటలు పండిస్తారు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు ఆగిపోయాయి అన్నారు.గత ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ కు సరిపాడు మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులను బెదిరించి ప్రలోభాలకు గురి చేసి వారిని పార్టీలో జాయిన్ చేసుకున్న వ్యక్తి ఈరోజు ఆ విధానాల పై మాట్లాడడం మి విజ్ఞతకే వదిలేస్తున్నాము అన్నారు. కెసిఆర్ కు నతిభ్రమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద, కాంగ్రెస్ నాయకుల మీద ఇష్టమొచ్చినట్లు వాక్యాలు చేయడం ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకుంటే ప్రజలు బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో లేకుండా చేస్తారు అన్నారు. అధికారం పోయేసరికి బాధలో భవిష్యత్తులో కటకటాలు లెక్క పెట్టాల్సి వస్తుందని భయంలో యాత్రలు అనే పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రజల ముందుకు వస్తున్నారు ఇది యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వరంగల్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరెడ్డి, బొంపెల్లి దేవేందర్ రావు, ఎల్డిఎం కుందూరు వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, టీపీసిసి మాజీ జనరల్ సెక్రటరీ మర్నేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కందుకూరి పూర్ణచందర్, కృష్ణరెడ్డి, రతన్ రావు, పోలపల్లి బుచ్చిరెడ్డి, కీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.